సాక్షి ప్రకాశం

గురువారం | 9 | నవంబర్ | 2023



జగనన్న పాలనలో సామాజిక సాధికారత

జగనన్న పాలనలోనే సామాజిక సాధికారత సాధ్యమని మంత్రులు పేర్కొన్నారు. విలేకరులతో మాట్లాడారు. - IIలో..



బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని మంత్రులు పేర్కొన్నారు. - IIలో..

గరిష్టం/కనిష్టం
31/24.3

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

వచ్చేనెల డీఈడీ రెండో సెమిస్టర్ థియరీ పరీక్షలు

ఒంగోలు: డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ రెండో సెమిస్టర్ 2022–24 రెగ్యులర్, 2021–23, 2020–22 బ్యాచ్‌లలో ఫెయిలైన విద్యార్థులకు డిసెంబర్ నెలలో థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వీఎస్ సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 24వ తేదీలోపు అన్ని సబ్జక్టులకు రూ.150, మూడు సబ్జక్టులకు రూ.140, రెండు సబ్జక్టులకు రూ.120, ఒక సబ్జక్టుకు రూ.100 చెల్లించాల్సి ఉంటుందన్నారు. అపరాధ రుసుము అదనంగా రూ.50లతో ఈనెల 30వతేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఫీజును విద్యార్థులు వారు అభ్యసించిన కాలేజీ ప్రిన్సిపాల్‌కు చెల్లించాలన్నారు.

నేటి నుంచి రేపల్లె- మార్కాపురం రైలు రాకపోకలు

మార్కాపురం: రేపల్లె–మార్కాపురం, మార్కాపురం–తెనాలి రైళ్లను గుంటూరు రైల్వే డివిజన్ అధికారులు గురువారం నుంచి పునరుద్ధరిస్తూ దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎ.సురేష్‌రెడ్డి ఉత్తర్వులు ఇచ్చారని గుంటూరు రైల్వే డివిజన్‌కు సంబంధించి మార్కాపురం పట్టణానికి చెందిన డీఆర్‌యూసీసీ మెంబరు ఆర్‌కేజే నరసింహం బుధవారం తెలిపారు. గుంటూరు–గుంతకల్ డబ్లింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ రైళ్లను ఇటీవల రద్దు చేశారు. మళ్లీ గురువారం నుంచి రాకపోకలు యధావిధిగా ఉంటాయని ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. 07889 రైలు ఉదయం 4 గంటలకు రేపల్లెలో బయలుదేరి 9.45 గంటలకు మార్కాపురం వస్తుందని తెలిపారు. 07890 రైలు ఉదయం 9.50 మార్కాపురం నుంచి బయలుదేరి తెనాలికి మధ్యాహ్నం 2 గంటలకు చేరుతుందని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

● కలెక్టర్ దినేష్ కుమార్



సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని అందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. బుధవారం ప్రకాశం భవనంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమావేశం నిర్వహించారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా పూర్తి పారదర్శకంగా రూపొందిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్నీ కాలేజిల్లో ఫారం -6 ద్వారా అర్హులైన వారిని కొత్తగా ఓటరు జాబితాలో చేర్చాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా వచ్చిన ఈవీఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తయిందని తెలిపారు. రాజకీయ పార్టీలు బీఎల్‌ఏలను ఏర్పాటు చేసుకుని బీఎల్‌ఓలకు సహకరించాలన్నారు. వచ్చే జనవరి 5వ తేదీ తుది ఓటరు జాబితా ప్రకటిస్తామన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, డిలీషన్‌లు వంటివి పక్కాగా పరిశీలించి చేయాలన్నారు. ఓటరుకు ఆధార్ అనుసంధనం వేగంగా పూర్తి చేయాలన్నారు. దీనిలో జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వైఎస్ఆర్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు కాలేషాబేగ్, స్వరూప్,రసూల్, రాజశేఖర్, సత్యం, సుదర్శన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమల సరఫరాకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంగోలు టౌన్: జగనన్న పాలవెల్లువ, పాడిపరిశ్రమల అభివృద్ధిలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు సరఫరా చేయడానికి గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరక్టర్ టి.రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వైఎస్సార్ క్రాంతి పథకంలో పంపిణీ చేయనున్న నాణ్యమైన మేలుజాతి పాడి గేదెలు, చూడి గేదెలు, ఆవులను సరఫరా చేయడానికి అర్హత కలిగిన ఫారమ్ కలిగిన ఏజెన్సీలతో ఎన్‌ఫేనల్మెంట్ చేసేందుకు ప్రఖ్యాతి గాంచిన ఫారాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులతో పాటుగా బ్రోచర్‌తో కూడిన సొంత ఫారం రిజిస్ట్రేషన్, చిరునామా వివరాలను జత చేయాల్సి ఉంటుంది. పశువుల జాతి, ప్రాంతం, గతంలో చేపట్టిన ప్రాజక్టులకు సంబంధించిన అనుభవం తదితర వివరాలను కూడా తెలియజేయాల్సి ఉంటుందన్నారు. బ్యాంకు అకౌంటు, పన్నుల చెల్లింపు, పాడిగేదెలు, చూడు గేదెల జాతి వారీగా కొటేషన్ వివరాలను విధిగా జత చేయాలని తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఒంగోలులోని ప్రగతి భవనంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో అందజేయాలని కోరారు.





పాదయాత్రగా వస్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రులు మేరుగు నాగార్జున, ఆదిమూలపు సురేష్, ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎంపీలు మాగుంట, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

సభకు హాజరైన అశేష జనవాహిని (ఒక భాగం)

సామాజిక చైతన్యంతో.. కదం తొక్కిన కనిగిరి

సామాజిక సాధికారతతో సరికొత్త వెలుగులు తీసుకొచ్చిన అభిమాన నేత, ముఖ్యమంత్రికి అణగారిన వర్గాల వారు జేజేలు పలికారు. వై నాట్ 175.. జగన్ మళ్లీ రావాలి..జగనే కావాలి అంటూ నినదించారు. కనిగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన జనంతో పట్టణం హోరెత్తింది. సాధికారిక యాత్రకు అడుగడునా జనం నీరాజనం పలికారు.



వేదిక ముందు విజయసాయిరెడ్డి, మాగుంట శ్రీనివాసులరెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మ తదితరులు



వేదికపై సంఘీభావంగా అభివాదం చేస్తున్న మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యేలు బుర్రా మధుసూదన్ యాదవ్, హఫీజ్‌ఖాన్, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు తదితరులు



వైఎస్సార్ సీపీ జెండాలు చేతబట్టి కార్యకర్తల ఉత్సాహం

కనిగిరి రూరల్: కనిగిరి జనసంద్రమైంది. వైఎస్సార్ సీపీ సామాజిక, సాధికార యాత్ర సభకు జనం పోటెత్తారు. చిన్నా..పెద్దా తేడా లేకుండా అభిమాన గణం కేరింతలతో కోలాహలంగా మారిపోయింది. బుధవారం మధ్యాహం నుంచి ప్రారంభమైన సందడి ఆరు గంటలపాటు ఆద్యంతం ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. జనం చేతుల్లో పార్టీ జెండాలు రెపరెపలాడాయి. యాత్ర దిగ్విజయం కావడంతో పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. బుధవారం మధ్యాహ్నం కనిగిరి మండలంలో నందనమారెళ్ల వద్ద ప్రారంభమైన సామాజిక సాధికార పాదయాత్ర ఎంతో ఉత్సాహ భరితంగా సాగింది. నందనమారెళ్ల వద్ద ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో ఎంపీ, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులరెడ్డి, బీదా మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ పోతుల సునీత, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు మాదిగ, పార్టీ నాయకులకు ఘనస్వాగతం పలికారు. అక్కడే ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు ప్రభుత్వం అందజేసిన నూతన సబ్సిడీ ట్రాక్టర్లతో స్వాగతం పలికారు. అనంతరం సాగిన యాత్రలోని నాయకులకు సూరా పాపిరెడ్డి నగర్ వద్ద లారీ వర్కర్స్ కార్మికులు, కాశిరెడ్డి నగర్ వద్ద ఎస్టీలు, యానాదులు, దేవాంగనగర్ వద్ద ముస్లింలు, కేటీఆర్ స్కూల్ వద్ద విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. స్థానిక చెక్‌పోస్టు వైఎస్సార్ విగ్రహానికి ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే బుర్రా, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నివాళులర్పించారు. అక్కడ బొల్లావులతో ఘన స్వాగతంతో పట్టణంలో పాదయాత్ర ప్రారంభమైంది. స్థానిక ఒంగోలు బస్టాండ్‌లో కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఆధ్వర్యంలో మహిళలు ఘన స్వాగతం పలికారు. అక్కడే హజరత్ పాచ్ఛాహుస్సేని దర్గాలో నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం యూత్ నాయకులు అతిథులను ఘనంగా సన్మానించారు. బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక బొడ్డు చావిడి సెంటర్‌లో వినాయకుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి యాత్ర నాజ్ సెంటర్, శ్రీనివాస మహల్ సెంటర్, వైఎస్సార్ రోడ్డు, మీదుగా వచ్చి పోలీస్ స్టేషన్ ఆవరణలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నేతలు నివాళులర్పించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో నేతలు మాట్లాడారు. సభా వేదిక ముందు ఎంపీ, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ విజయ సాయిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తదితరులు కూర్చున్నారు.



బొల్లావులతో విజయసాయిరెడ్డి, బుర్రా పక్కన ఎంపీ మాగుంట



ఆకట్టుకున్న విచిత్ర వేషధారణలు

పాదయాత్రలోని ప్రధాన అంశాలు

- పాదయాత్ర నాయకులకు పార్టీ యూత్ ఆధ్వర్యంలో సుమారు వందల బైక్‌లతో ఘన స్వాగతం పలికారు.
- సభలో ముఖ్య నేతల ప్రసంగాల్లో రానున్న ఎన్నికల్లో ఎంపీగా మాగుంట శ్రీనివాసులరెడ్డిని, ఎమ్మెల్యేగా బుర్రా మధుసూదన్ యాదవ్‌ను తిరిగి గెలిపించాలని పిలుపునివ్వడంతో ప్రజలు కేరింతలు కొట్టారు.
- ఎమ్మెల్యే బుర్రా, చైర్మన్ గఫార్‌ల వినతి మేరకు పట్టణంలో నూతన షాదీఖానా ఏర్పాటుకు రూ.2 కోట్ల మంజూరుకు కృషి చేస్తానని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా హామీ ఇచ్చారు.
- కనిగిరిలో స్పందన హాల్ ఏర్పాటుకు రూ.50 లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే వినతి మేరకు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి హామీ ఇచ్చారు.
- సభలో వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు ఎస్‌కే బుజ్జీ భారీ గజమాలతో అంజాద్‌బాషా, హాఫీజ్ ఖాన్, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌లను సన్మానించారు.
- సభలో ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, ఎమ్మెల్యే బుర్రాలు కలిసి వైఎస్సార్ సీపీ జెండాను పట్టుకుని ఊపడంతో యువతలో, ప్రజల్లో ఉత్సాహం హోరెత్తింది.
- పాదయాత్రలో స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఎంపీ విజయసాయిరెడ్డికి, ఎమ్మెల్యే బుర్రాకు, ఎంపీ, మంత్రులకు వీర కంకణం కట్టి స్వాగతించారు.
- పాదయాత్రలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హారతులిచ్చారు. విజయకేతనానికి చిహ్నంగా పావురాళ్లను ఎగుర వేశారు.
- వాసవీ సత్ర జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, తమ్మినేని సుజాత, దేవకి సత్యావతి, దీప, రామన బోయిన ప్రశాంతిశ్రీను, దాసరి మురళీ, దేవకి రాజీవ్‌లు ఘనంగా సన్మానించారు.
- సభా ముగింపు తర్వాత ఎమ్మెల్యే బుర్రాతో కలిసి స్థానిక నేతలు విజయ చిహ్నాన్ని చూపారు.

వైఎస్సార్ సీపీ చేపట్టిన పాదయాత్ర, వివిధ కార్యక్రమాల్లో గంగసాని లక్ష్మి, మూడమంచు వెంకటేశ్వర్లు, గాయం సావిత్రి, అత్యాల జఫన్య, జెడ్పీటీసీలు చప్పిడి సుబ్బయ్య, మేకల శ్రీనివాసుల యాదవ్, లక్ష్మీ కాంతంరెడ్డి, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి పెరుగు మురళీకృష్ణ, సీహెచ్ సాలమ్న్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకుల రెడ్డి, సంగు సుబ్బారెడ్డి, గంగసాని హుస్సేన్ రెడ్డి, జీ బొర్రారెడ్డి, భువనగిరి వెంకటయ్య, వేల్పుల వెంకటేశ్వర్లు, ఖాదర్‌బాషా, బుజ్జీ, యక్కంటి శ్రీను, మహేష్ నాగ్, చెరుకూరి సతీష్, గజ్జల వెంకటరెడ్డి, డాక్టర్ రసూల్, శ్రీరాం సతీష్, కిషోర్, మాలీ, చింతం శ్రీను, నాలీ, మీరావలి, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'వై ఏపీ నీడ్స్ జగన్'

- పార్టీ పతాకం ఎగురవేయడంతోపాటు ఆ సచివాలయ పరిధిలోనే నిద్ర కార్యక్రమం నిర్వహించాలి
- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి



బాలినేని శ్రీనివాసరెడ్డి



జంకె వెంకటరెడ్డి

ఒంగోలు: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రతి మండలంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, ఇందుకు మండలంలోని నాయకులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని మాజీమంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు అండ్ కో నిత్యం వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని, ఈ సందర్భంగా వాస్తవాలను ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో ఏమేమి పథకాలు, ఎవరెవరికి, ఎంతమేర ఆ సచివాలయం ద్వారా ప్రజలకు అందించారు? ఆ సచివాలయ పరిధిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు. వీటికి సంబంధించి సచివాలయ పరిధిలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలు ఉంచడంతోపాటు వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలన్నారు. సచివాలయ పరిధిలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలు వివరించడంతో పాటు వారికి రిపోర్టు కార్డు అందించి దాని మీద చంద్రబాబు ఇచ్చిన హామీలు, జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలలో ఏవి అమలవుతున్నాయి, వారికి ఏ పథకాలు అందాయనే దానిపై టిక్ వేయించి వారికి వచ్చిన స్కోర్‌ను వివరించాలన్నారు. దాంతో పాటు చివర్లో వారి ద్వారా జగన్ పాలనకు స్టాంపు వేయాలని కోరాలన్నారు. ముఖ్యంగా చంద్రబాబు పాలనకు, జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మధ్య వ్యత్యాసాన్ని స్పష్టంగా వివరించాలన్నారు.

అభివృద్ధి..సంక్షేమానికి ప్రాధాన్యత



సదస్సులో వేదికపై ఎంపీలు, మంత్రులు



సదస్సుకు హాజరైన వివిధ వర్గాల ప్రజలు

- అభివృద్ధితో మారిన కనిగిరి రూపురేఖలు
- అణగారిన వర్గాల అభివృద్ధికి రూ.1382 కోట్లు
- రూ.1250 కోట్లతో వాటర్‌గ్రిడ్
- రూ.125 కోట్లతో ఇంటింటికీ కొళాయి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

కనిగిరి రూరల్: అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత కల్పిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని రాజ్యసభ సభ్యుడు, దక్షిణకోస్తా జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయి రెడ్డి తెలిపారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో కనిగిరి రూపురేఖలు మారిపోయాయన్నారు. సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా బుధవారం సమాజంలో వివిధ వర్గాలను ప్రభావితం చేయగల వ్యక్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడంలేదని దుష్ప్రచారం చేస్తున్న విపక్షాల నోర్లు మూయించాలని, సీఎం జగన్ చేసిన మంచిని ప్రజలకు వివరించాలని కోరారు. కనిగిరి మున్సిపాలిటీలో జల్‌జీవన్ మిషన్ కింద రు.125 కోట్లతో ఇంటింటికీ మంచినీటి కుళాయి ఏర్పాటు చేశారని, రూ.122 కోట్లతో ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రహదారులు నిర్మించారని, జాతీయ రహదారి 4 లో రూ.230 కోట్లతో మాలకొండ–సీతారాంపురం రహదారి నిర్మించారన్నారు. అలాగే రూ.1250 కోట్లతో వాటర్‌గ్రిడ్ ఏర్పాటుకానుందని, ప్రస్తుతం టెండర్ దశలో ఉందన్నారు. నిరుపేదల ఇంటి కల నెరవేర్చే క్రమంలో నియోజకవర్గంలో 18 వేల నివేశనస్థల పట్టాలు అందించినట్లు తెలిపారు. మరోవైపు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు విద్య, వైద్యం, ఆర్థిక సాధికారత, సామాజిక భద్రత, ఉపాధి కల్పన కోసం 2,54,213 మంది లబ్ధిపొందేలా రూ.1382 కోట్లు ఖర్చు చేశారన్నారు. బలహీన వర్గాల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందన్నారు. నియోజకవర్గంలో బీసీల సంక్షేమం కోసం రూ.551 కోట్లు, ఎస్సీలకు రూ.291 కోట్లు, ఎస్టీలకు రూ.28 కోట్లు ఖర్చు చేశారన్నారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీలకు రాజకీయ పదవుల్లో సైతం అగ్రతాంబూలం ఇచ్చారని గుర్తుచేశారు. ముగ్గురు జెడ్పీటీసీలు, ముగ్గురు ఎంపీపీలు, 8 మంది వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, 121 మంది సర్పంచ్‌లు, ఎంపీటీసీ పదవులు ఇచ్చినట్లు తెలిపారు.

అలాగే కనిగిరిని ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కనిగిరిలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడంతోపాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చేసిన మంచిని తెలియజేయాలని కోరారు. మరమ్మతులకు గురైన రోడ్లు త్వరలోనే పూర్వవైభవం సంతరించుకోనున్నాయన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కమీషన్ల పాపం మీదే..!

- కమీషన్లు ఎవరు తీసుకున్నారో దేవుని సాక్షిగా ప్రమాణం చేయాలి
- నేను రూ.40 లక్షల మెటీరియల్ ఇప్పిస్తే నాపై నిందలా
- దామచర్ల జనార్దన్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే బాలినేని ఫైర్
- తెలుసుకొని మాట్లాడమంటూ దేవినేని ఉమకు చురకలు



మీడియాతో మాట్లాడుతున్న బాలినేని

ఒంగోలు: కొత్తపట్నం వెళ్లే మార్గంలో బకింగ్ హాం కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణంలో కమీషన్లు తీసుకున్నారంటూ మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దామచర్ల ఆయన సామాజిక వర్గానికి చెందిన కాంట్రాక్టర్‌ను పెట్టి కమీషన్లు దండుకుని నాపై నిందలు వేయడం ఏమిటంటూ మండిపడ్డారు. 80 శాతం పనులు చేశానని ఒక వైపు అబద్ధాలు చెప్పాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రెండు సంవత్సరాలపాటు పనులు చేయకుండా ఉంటే పలు మార్లు మాట్లాడితే చివరకు కాంట్రాక్టర్ వచ్చారని, ఆయనతో మాట్లాడితే కేంద్రం నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, రూ.40 లక్షల మెటీరియల్ ఇస్తే పనులు చేస్తానని చెప్పడంతో తాను తన సొంతంగా రూ.40 లక్షల మెటీరియల్ ఇప్పించానన్నారు. నిర్ణీత సమయం గడిచిపోయిందంటూ కేంద్రం నిధుల మంజూరు నిలుపుదల చేస్తే బ్రిడ్జి ఉపయోగంలేకుండా పోతుందని తాను డబ్బులు వెచ్చించి నిర్మాణం పూర్తిచేయించానన్నారు. మీకో సొంత మీడియా ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని, నీతిమాలిన రాజకీయాలు చేయడం సరికాదన్నారు. నాకు కాంట్రాక్టర్ కమీషన్లు ఇచ్చానని చేసిన ఆరోపణలపై దేవుని సాక్షిగా ప్రమాణం చేసేందుకు దామచర్ల సిద్ధం కావాలని సవాల్ విసిరారు. నేను సాయిబాబా ఆలయం, వెంకటేశ్వరస్వామి గుడికి ఎక్కువగా వెళుతుంటానని అక్కడ ప్రమాణం చేసేందుకు సిద్ధం అన్నారు. జనార్దన్ కూడా ఆయన బిడ్డల మీద ఏ ఆలయంలో ప్రమాణం చేస్తారో చెప్పాలన్నారు. కమీషన్లు ఎవరికి ఇచ్చారో ఆ కాంట్రాక్టర్ చెప్పాలని, అందుకు ఆయనను కూడా ప్రమాణానికి తీసుకురావాలని జనార్దన్‌కు స్పష్టం చేశారు. ఎదురు డబ్బులు తాము పెడితే తమపై నిందలు వేయడం ఏమిటంటూ మండిపడ్డారు. టీడీపీ జిల్లా ఇన్‌చార్జిగా వచ్చిన దేవినేని ఉమ కూడా ఇద్దరికి ఇద్దరు సరిపోయారన్నారు. అసలు ఏం జరిగిందనేది కనుక్కోవాల్సింది పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ద్వారా ఉమ క్యారెక్టర్ కూడా దెబ్బ తింటుందని గుర్తుంచుకోవాలన్నారు. ఇది మంచి పద్ధతి కాదని, తాను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఈ సవాల్ స్వీకరించేందుకు జనార్దన్ సిద్ధం కావాలని బాలినేని సవాల్ విసిరారు.

జగనన్న పాలనలోనే సామాజిక సాధికారత

- జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవడం చారిత్రాత్మక ఆవశ్యకత
- డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా
- సామాజిక న్యాయమే జగనన్న ఆలోచనా విధానం: మంత్రి ఆదిమూలపు సురేష్



విలేకరుల సమావేశంలో మంత్రులు అంజాద్‌బాషా, ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, బీద మస్తాన్‌రావు, జూపూడి ప్రభాకర్, ఎమ్మెల్యే బుర్రా, ఎమ్మెల్సీ సునీత

కనిగిరి రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన చారిత్రాత్మక ఆవశ్యకత రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉందని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి పథంలో ముందడుగు వేయాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలన్నారు. 76 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో సామాజిక సాధికారత అనేది కలగానే మిగిలిందన్నారు. కానీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తూ సామాజిక సాధికారితను చాటుతున్నారన్నారు. 70 శాతానికి పైగా బడుగు బలహీన వర్గాలను గత ప్రభుత్వాలు కేవలం ఓటుబ్యాంకుగానే వాడుకున్నాయని దుయ్యబట్టారు. కానీ మంత్రివర్గంలో సింహభాగాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు కేటాయించిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అందుకు నిదర్శనం తామేనన్నారు. ఉపముఖ్యమంత్రుల పదవుల్లో కూడా అగ్రభాగం బడుగు బలహీన వర్గాలకే ఎక్కువ ప్రాధాన్యం కల్పించారన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ జగనన్న ఆలోచనా విధానం, భావజాలమే సామాజిక న్యాయమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు అత్యున్నత ప్రాధాన్యం కల్పించారన్నారు. గత టీడీపీ పాలనలో సామాజిక న్యాయం, సామాజిక సాధికారత ఎన్నికలకు ముందు పెదవులకే పరిమితమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల విద్యాభివృద్ధికి, ఆర్థిక ప్రోత్సాహకానికి ప్రభుత్వం బృహత్తరమైన పథకాలకు శ్రీకారం చుట్టిందని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ మహిళలకు ప్రత్యేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా మహిళా సాధికారికతకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రాజ్యాంగ పరంగా రావాల్సిన హక్కులను చంద్రబాబునాయుడు హరించారని ధ్వజమెత్తారు. కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కొన్ని వేల కోట్ల రూపాయలు నేరుగా లబ్ధిదారులకు అందుతుండటంతో తామంతా గుండెల మీద చేయి వేసుకుని ప్రశాంతంగా జీవిస్తున్నామని, చంద్రబాబునాయునికి తెలిసేలా సామాజిక సాధికార యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. నాడు చంద్రబాబునాయుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిధులు కాజేస్తే, ప్రస్తుత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అగ్రతాంబూలం ఇచ్చి రూ.1.70 లక్షల కోట్లు లబ్ధి చేకూర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. జనగణన అనే గొప్ప కార్యక్రమాన్ని తీసుకొని మా కులాల ఔన్నత్యాన్ని ముందుకు తీసుకువెళ్తున్న నేత సీఎం జగన్ అన్నారు. అంబేడ్కర్, జ్యోతిబాపూలే, జగజ్జీవన్‌రామ్ ఆలోచనా విధానాన్ని సీఎం అవలంబిస్తున్నారన్నారు. ఎంపీ బీదా మస్తాన్‌రావు మాట్లాడుతూ బీసీలంటే బ్యాక్‌వర్డ్ కాదని, బ్యాక్‌బోనని అభివర్ణించిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఎంతో లబ్ధి చేకూరిందని, సామాజిక సాధికార బస్సుయాత్రకు వస్తున్న విశేష స్పందన ఇందుకు నిదర్శనమన్నారు. దేశంలోనే సామాజిక న్యాయానికి, సంక్షేమానికి ఒక రోల్ మోడల్ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, జూపూడి ప్రభాకర్, కాకుమాని రాజశేఖర్, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు న్యాయం



వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: గత టీడీపీ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని, వారందరినీ అక్కున చేర్చుకుని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా నిలబెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. కనిగిరిలోని పామూరు బస్టాండ్ చర్చి సెంటర్‌లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర సభలో పలువురు నేతలు ప్రసంగించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ కనిగిరి లాంటి చోట బీసీని ఎమ్మెల్యేగా నిలబెట్టి గెలిపించిన ఘనత వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డిదని చెప్పారు. జిల్లాలో ఉద్దండుడైన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి లాంటి వారు రెండు అడుగులు వెనక్కి వేయడం వల్లే దళితుడినైన తాను మంత్రిగా మీ ముందున్నానంటూ చెప్పుకొచ్చారు. వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయన్ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. సంక్షేమం, అభివృద్ధితోపాటు, సామాజిక న్యాయం, బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం ఇచ్చి చేతల్లో చూపిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ అని కొనియాడారు. కనిగిరి ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఇంటింటికీ సాగర్ జలాలు అందించే బృహత్తర కార్యక్రమాన్ని సీఎం జగన్ మొదలు పెట్టారని చెప్పారు. వైఎస్సార్ సీపీ జెండా మోసిన తరువాత వేరే జెండా పట్టుకోవాల్సిన అవసరంలేదని..మేమంతా జగనన్న సైనికులం అని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో స్వపక్షం లేదు, విపక్షం లేదు, మతం చూడం, కులం చూడం, పార్టీలకతీతంగా, అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. మోసం అన్నా, అవినీతి అన్నా, అరాచకం అన్నా.. అవమానం అన్నా.. దోపిడీ అన్నా.. పేద వర్గాలను కించపరచడం అన్నా.. అది చంద్రబాబు పాలనలోనే అని ఘాటుగా విమర్శించారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎనలేని లబ్ధి జరిగిందన్నారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసేందుకు జగనన్న సైనికులు సిద్ధంగా ఉన్నారన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిందని ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. చంద్రబాబు అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని, ప్రభుత్వంపై లేనిపోని అభాండాలు వేస్తూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబును చూస్తే స్కామ్‌లు గుర్తొస్తున్నాయని, గజదొంగల ముఠా అది.. పచ్చమీడియా ముఠా అది అని విమర్శించారు. చంద్రబాబు పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య, వైద్యం లేకుండా చేశాడని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఎన్నో కష్టాలు, ఎన్నో అవమానాలు పడ్డారని కనీస గౌరవంలేదని చెప్పారు. మహిళలకు మంచి చేస్తానని నమ్మించి మోసంచేసి ఓట్లు వేయించుకున్నారన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అందచేసి పేదవాడింట సంక్షేమ కాంతులు నింపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జూపూడి ప్రభాకర్ అన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మధ్యలో దళారులు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకే చేరుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వైఎస్సార్ సీపీ చేసిన సంక్షేమం గురించి సామాజిక సాధికార బస్సుయాత్ర ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. పేదోడికి ఉన్నత చదువులు చదువుకునే అవకాశం కల్పించి.. బడుగు, బలహీన వర్గాల వారికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. నవరత్నాల పథకాలతో ప్రతిఇంట్లో కనీసం లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూర్చారని తెలిపారు.

న్యూస్‌రీల్

అవసరమైతేనే హిస్టెరెక్టమీ చేయాలి

- కలెక్టర్ దినేష్‌కుమార్



వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్

ఒంగోలు అర్బన్: అన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో హిస్టెరెక్టమీ (గర్భ సంచి తీసివేయుట) ప్రక్రియను కేవలం అవసరమైతే చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ప్రకాశంభవనంలో హిస్టరెక్టమీపై బుధవారం సమీక్షా సమావేవం నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సలు కేవలం రిజిస్టర్ ఓబీజీ ప్రసూతి, గైనకాలజీ డాక్టర్‌లు మాత్రమ చేసేలా చర్యలు తీసుకోలన్నారు. హిస్టరెక్టమీకి సంబంధించి ఆసుపత్రుల్లో ఆపరేషన్ రికార్డుల్లో ముఖ్య కారణాలు పొందుపరచాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి హిస్టెరెక్టమీ కమిటీ రికార్డులు అన్నీ పరిశీలించి నిర్దేశించిన విధానాలకు విరుద్ధంగా ఉన్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్ఓ రాజ్యలక్ష్మి, డీసీహెచ్ఎస్ మూర్తి, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి భగీరది, జీజీహెచ్ సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, ఇతర డాక్టర్‌లు సంధ్యరాణి, శ్రీదేవి, పద్మజ, నాగార్జున ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఔషధ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలి

- జిల్లా ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ భ్రమరాంబ

ఒంగోలు సెంట్రల్: ఔషద మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించి ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ భ్రమరాంబ అన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం అజాదీకా అమృత మహోత్సవ్‌లో భాగంగా ఒంగోలు వ్యవసాయశాఖ ఏడీఏ కార్యాయంలో బుధవారం వ్యవసాయశాఖ సిబ్బంది, ఫిషరీస్ సిబ్బంది, రైతులకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించారు. యుష్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ భ్రమరంబ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం భూమి ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. ఔషద మొక్కల పెంపకంతో ప్రజలు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. ఉచిత వైద్యశిబిరం నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మండల వ్యవసాయాధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఔషద మొక్కల పెంపకం ప్రోత్సహించాలన్నారు. ఏడీఏ రమేషబాబు పాల్గొన్నారు.

నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీ విజయసాయిరెడ్డి

- ఎంపీ విజయసాయిరెడ్డి

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ తరహాలో తీర్చిద్దారని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నాడు-నేడు పనులను ఎంపీ విజయసాయిరెడ్డి పరిశీలించారు. సామాజిక సాధికార బస్సుయాత్ర సందర్భంగా కనిగిరి వచ్చిన ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వచ్చారు. ఈసందర్భంగా ఆయన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌తో కలిసి నాడు-నేడు పనులను పరిశీలించి అనంతరం విద్యార్థులతో చర్చించారు. నాడు నేడుద్వారా పాఠశాలలో జరిగిన అభివృద్ధిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న గోరుముద్ద సరిగా అందుతోందా లేదా అని విద్యార్థులను ప్రశ్నించారు. ప్రతి విద్యార్థికి జగనన్న అమ్మ ఒడి, విద్యాకానుక పథకాలు అందాయా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పేద, ధనిక తేడాలేకుండా అందరూ చదువుకోవాలనే ధ్యేయంతో పథకాలు అమలుచేస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతివిద్యార్థి మెరుగైన ఫలితాల సాధించి ఉన్నత విద్యదిశాగా ముందుకు సాగాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాష, మంత్రులు ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, మున్సిపల్ చైర్మన్ షేక్.అబ్దుల్ గఫార్ పలువురు పాల్గొన్నారు.

ఎంపీ విజయసాయిరెడ్డికి విన్నపాలు

కనిగిరి రూరల్: సామాజిక సాధికార యాత్రలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన తటస్థులు, మేధావుల, ఉద్యోగుల సమావేశంలో పలువురు తమ సమస్యలపై పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య మాట్లాడుతూ కనిగిరిలో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని, న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విన్నవించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీకృష్ణా మాట్లాడుతూ కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, డ్రింకింగ్ వాటర్ క్యూరిఫికేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్టీ నాయకుడు శ్రీరాం సతీష్ పలు సమస్యలను విన్నవించారు. దీంతో స్పందించిన ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ వినతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.



ఎంపీ విజయసాయిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న న్యాయవాదులు

ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున, మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ బీదా మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ పోతుల సునీత, కాకుమాని రాజశేఖర్, కనకరావు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యతో మాజీ నేవీ ఉద్యోగి ఆత్మహత్య

జరుగుమల్లి: ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ మాజీ నేవీ ఉద్యోగి పల్లా లింగయ్య (65) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. గ్రామ రెవెన్యూ అధికారి వివరాల ప్రకారం.. మండల పరిధిలోని చింతలపాలెం గ్రామానికి చెందిన పల్లా లింగయ్య నేవీలో పనిచేసి పదవీ విరమణ చెందారు. ఆయన భార్య రాజ్యలక్ష్మి పదేళ్ల క్రితం మృతి చెందగా, చింతలపాలెం గ్రామంలోనే తన కుమారుడు పల్లా రాజేష్‌తో కలిసి జీవిస్తున్నారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న లింగయ్య..బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన కుమారుడు రాజేష్ చూడగా తండ్రి మృతి చెంది ఉన్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ రెవెన్యూ అధికారి మృతుని ఇంటికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వీఆర్ఓ ఎం వాసవి తెలిపారు.

సొసైటీలు పోటీతత్వంతో పనిచేయాలి

- కలెక్టర్ దినేష్‌కుమార్



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: సహకార రంగంలో ఉన్న విస్తృతమైన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సొసైటీలు పోటీతత్వంతో పనిచేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ సూచించారు. సహకార శాఖ అధికారులతో ప్రకాశంభవనంలో బుధవారం జిల్లా కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గత రెండున్నరేళ్లుగా సహకార రంగంలో వస్తున్న నూతన అవకాశాలను సహకార సంఘాలు అందిపుచ్చుకోవాలన్నారు. మారుతున్న విధివిధానాలకు అనుగుణంగా సహకార సంఘాలు పని తీరు మార్చుకోవాలన్నారు. మొదటి డీసీడీసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించారు. నూతన పీఏసీఎస్‌ల ఏర్పాటు, కంప్యూటరీకరణ, కామన్ సర్వీస్ సెంటర్‌లు లాభాల బాట పట్టాలన్నారు. జిల్లాలో సాల్ట్ కో ఆపరేటివ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్గానిక్ ఫార్మింగ్, ఫిషరీస్ కో ఆపరేటివ్‌ల ద్వారా ఎగుమతుల అవకాశాలు పరిశీలించాలన్నారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి పోలిశెట్టి రాజశేఖర్, వ్యవసాయ శాఖ జేడీ శ్రీనివాసరావు, ఫిషరీస్ జేడీ చంద్రశేఖర్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ జేడీ బేబిరాణి, పీడీసీసీ సీఈఓ, పంచాయతీరాజ్ ఎస్ఈ కొండయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

వరద ఉధృతికి కారుతో సహా వ్యక్తి గల్లంతు

- వ్యక్తిని కాపాడిన రెస్క్యూ టీం



వరద ఉధృతిలో కొట్టుకుపోయిన కారు



హనుమంతరావును కాపాడిన రెస్క్యూ టీం

నాగులుప్పలపాడు: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాగులుప్పలపాడు మండలం తిమ్మనపాలెం-నాగులుప్పలపాడు రహదారిలోని హనుమాపురం డొంకవాగు ఉధృతంగా ప్రవహించింది. ఈ క్రమంలో ఉధృతి వేగం తెలియక ఒమ్మెవరం గ్రామానికి చెందిన గోగినేని హనుమంతరావు ఆ రోడ్డులో తిమ్మన్నపాలెం వెళ్లేందుకు కారులో వాగు దాటుతుండగా వరద ఉధృతికి కారుతో సహా నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. అలా కొట్టుకుపోతూ కారులో నుంచి బయటకు వచ్చి చిల్లచెట్లను పట్టుకొని అలాగే ఉండిపోయి సహాయం కోసం కేకలు వేయడంతో సమీపంలోని వారు గమనించి పోలీసులకు సమాచారమందించారు. ఎస్సై హరిబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఒంగోలు నుంచి రెస్క్యూ టీం ను పిలిపించి వరద నీటిలో చిక్కుకున్న హనుమంతరావును కాపాడారు.

నేటి నుంచి మాక్ పోలింగ్

- ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్



ఈవీఎం గోదామును పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి) ప్రక్రియలో భాగంగా గురువారం నుంచి మాక్ పోలింగ్ ప్రక్రియ చేపడుతున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. ఎఫ్ఎల్‌సీ జరుగుతున్న ఈవీఎంల గోదామును బుధవారం సందర్శించారు. సంబంధింత అధికారులతో ప్రకియ తీరుతెన్నుపై మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ బీయులు, సీయులు, వీవీప్యాట్‌ల పరిశీలన దాదాపుగా పూర్తయిందన్నారు. వాటిలో మొత్తం మీద సగటున 0.5శాతం లోపాలు గుర్తించామని, వాటిని తయారు చేసిన కంపెనీకి పంపామన్నారు. ఈవీఎంలు కొత్తవి కావడంతో తిరస్కరణకు గురైన వాటి సంఖ్య చాలా తక్కువగా ఉందన్నారు. పరిశీలన ప్రక్రియ మొత్తం కట్టుదిట్టమైన భద్రత మధ్య, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. గురువారం నుంచి రెండు రోజుల పాటు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో వారు ఎంపిక చేసుకున్న ఈవీఎంలకు మాక్ పోలింగ్ నిర్వహిస్తామన్నారు. కలెక్టర్‌తో పాటు డీఆర్ఓ శ్రీలత, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

రైతులకు నష్ట పరిహారం త్వరగా అందించాలి

- కలెక్టర్ దినేష్‌కుమార్



జాతీయ రహదారుల నిర్మాణాలపై సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: జాతీయ రహదారుల నిర్మాణాల కోసం భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్‌లో ఉన్న నష్ట పరిహారాన్ని త్వరగా అందించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రకాశంభవనంలో జాతీయ రహదారులు, రెవెన్యూ, విద్యుత్, నీటిపారుదల, అటవీ సంబంధిత శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల అథారిటీకి భూములు ఇచ్చి నష్టపరిహారం పొందిన రైతుల నుంచి జాతీయ రహదారుల అథారిటీ వారి పేరుపై త్వరితగతిన మ్యుటేషన్ చేయాలని ఆర్‌డీఓలను ఆదేశించారు. ఈ రహదారుల నిర్మాణాల్లో భాగంగా అవసరమైన చోట కల్వర్టులు నిర్మించేందుకు జాతీయ రహదారులు, నీటి పారుదల, విద్యుత్ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేయాలన్నారు. అదేవిధంగా విద్యుత్ స్తంభాలను మార్చాల్సిన ప్రదేశాలను కూడా విద్యుత్, జాతీయ రహదారుల అధికారులు సంయుక్తంగా తనిఖీ చేయాలన్రాఉ. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ లక్ష్మారెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఒంగోలు, కనిగిరి ఆర్‌డీఓలు విశ్వేశ్వరరావు, జాన్ ఇర్విన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ నరసింహం, పవర్‌గ్రిడ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇద్దరిని అదుపులోకి తీసుకున్న సిట్ అధికారులు

మార్కాపురం: ఒంగోలు సిట్ అధికారులు మార్కాపురం పట్టణానికి చెందిన ఇద్దరిని అదుపులోనికి తీసుకున్నట్లు తెలిసింది. బుధవారం ఒంగోలు నుంచి వచ్చిన అధికారుల బృందం స్థానిక పోలీసుల సహకారంతో ఇద్దరిని అదుపులోనికి తీసుకుని ఒంగోలుకు తరలించి విచారిస్తున్నట్లు సమాచారం. ఫేక్ డాక్యుమెంట్లకు సంబంధించి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది.

రేపు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలు

ఒంగోలు: రాష్ట్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలు ఈనెల 10న స్థానిక డీఆర్ఆర్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వీఎస్ సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. విజేతలకు సాయంత్రం 4 గంటలకు బహుమతులు అందజేస్తామన్నారు. పూర్తి వివరాలకు ఆప్‌కాస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ టి.రమేష్‌ను సంప్రదించాలని కోరారు.

క్లుప్తంగా

హెడ్మాస్టర్లు కీలక పాత్ర పోషించాలి



అవగాహన కల్పిస్తున్న సమగ్రశిక్ష ఏయంవో రమేష్

ఒంగోలు: ప్రాథమిక, సబ్జెక్టు స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ వీఎస్ సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక డీఆర్ఆర్ఎం మున్సిపల్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన ఒంగోలు డివిజన్ పరిధిలోని స్కూల్ కాంప్లెక్స్ పాఠశాలల హెడ్మాస్టర్లు, సంబంధిత మండలాల విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతినెలా ఎలాంటి చర్యలు చేపట్టాలనే దానిపై కూలంకషంగా వివరించారు. సమగ్ర శిక్ష ఏఎంఓ రమేస్ ఫిర్కి యాప్, భారతీయ భాషా ఉత్సవ్, విద్యాంజలి కార్యక్రమాల గురించి వివరించారు. ఒంగోలు ఎంఈవో టి.కిషోర్‌బాబు ఇన్‌చార్జిగా వ్యవహరించారు.

ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలి



మాట్లాడుతున్న ఈఆర్ఓ వరకుమార్‌తో తహసీల్దార్, సిబ్బంది

మద్దిపాడు: ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలని సంతనూతలపాడు ఈఆర్ఓ వరకుమార్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలు, బీఎల్ఓలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విడుదల చేసిన ఓటర్ల లిస్టులు డోర్ నెంబర్ లేని ఓటర్లను, డబుల్ ఎంట్రీ అయిన ఓటర్లను పరిమినెంట్‌గా గ్రామాలను వదిలి వెళ్లిన వారి ఓట్లను తొలగించాలని బీఎల్ఓలను ఆదేశించారు. తమ ఒరిజినల్ ఫొటోలు తెచ్చుకోమ్మని చెప్పాలని ఆదే విధంగా 80 సంవత్సరాలు వయసు పైబడిన వారు మండలంలో 6 వందల మంది ఉన్నట్లు రికార్డుల్లో ఉందని వారు నిజంగా 80 సంవత్సరాలు పైబడిన వారా లేదా అన్న విషయాలు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. మండవ అప్పారావు, మండవ జయంత్‌బాబు, చెన్నుపల్లి రమణ, తహసీల్దార్ రజనీకుమారి పాల్గొన్నారు.

నెల రోజుల్లో రోడ్లు పూర్తి చేయాలి

- నెహ్రూ నగర్‌లో పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే బాలినేని
- సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆదేశం



సమస్యల గురించి అడిగి తెలుసుకుంటున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి

ఒంగోలు సబర్బన్: నగరంలోని 50వ డివిజన్ పరిధిలో ఉన్న నెహ్రూ నగర్ ఎక్స్‌టెన్షన్‌లో రోడ్లన్నీ నెల రోజుల్లో పూర్తి చేయాలని ఒంగోలు నగర పాలక సంస్థ అధికారులను ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన స్థానిక కార్పొరేటర్ అంబటి ప్రసాదుతో కలిసి పర్యటించారు. వర్షాలు పడటంతో ఇళ్ళలోకి నీళ్ళు వస్తున్నాయని, ఖాళీ ప్లాట్లు ఉండటంతో చెట్లు విపరీతంగా పెరిగి పాములు కూడా వస్తున్నాయని, రోడ్లు సరిగా లేవని, మురుగు బయటకు పోయే వీలు లేక రోడ్ల మీదే ఉంటోందని స్థానికులు బాలినేనికి సమస్యలను ఏకరువు పెట్టారు. దీంతో స్పందించిన బాలినేని ఒంగోలు నగర పాలక సంస్థ అధికారులను నెహ్రూ నగర్‌లో సమస్యలను నెల రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. తక్షణమే పరిష్కారం అయ్యే పనులు పూర్తి చేయాలన్నారు. జేసీబీలు ఏర్పాటు చేసి ఖాళీ స్థలాల్లో ఉన్న పిచ్చి చెట్లను తొలగించాలని ఆదేశించారు. మురుగు సాఫీగా బయటకు పోయేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా నెల రోజుల్లో నెహ్రూ నగర్ ఎక్స్‌టెన్షన్‌లోని రోడ్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కఠారి శంకర్, చావల శ్రీనివాసులు, స్థానిక కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు, డివిజన్ అధ్యక్షుడు సురేష్, బేతపూడి రాజేశ్వరితో పాటు పలువురు పాల్గొన్నారు.

'జగనన్నే ఎందుకు కావాలంటే' జయప్రదం చేయండి



కొత్తపట్నం: అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో సుజాత, ఈవోఆర్డి బాలచెన్నయ్య



చీమకుర్తి: కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, కన్వీనర్

కొత్తపట్నం: ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే సీఎం ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, ఈవోఆర్డి ఏ.బాలచెన్నయ్య పిలుపు నిచ్చారు. స్థానిక సచివాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లుకు అవగాహన సదస్సు నిర్వహించారు. నోడల్ అధికారిగా ఈవోఆర్డీ ఏ.బాలచెన్నయ్యను నియమించారు. ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించిన బోర్డులను ఆయా సచివాలయాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ నెల 9 నుంచి 23 వరకు ప్రతి సచివాలయం పరిధిలో విజయవంతంగా జరగాలని ఆదేశించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. బాలచెన్నయ్య మాట్లాడుతూ వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి ఈ కార్యక్రమం గురించి తెలియజేయాలని వివరించారు. వెల్ఫేర్ స్కీం తీసుకున్న వాళ్లు అర్హత ఉండి రాని వాళ్లు, ప్రతి ఇంటిలో ఒకరైన కార్యక్రమానికి వచ్చే విధంగా ఇంటికెళ్లి సమాచారం తెలియజేయాలన్నారు. అంతేకాక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, వార్డు మెంబర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులకు ఈ విషయాలు తెలియజేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే దీనికి సంబంధించిన బుక్లెట్లో ఉన్న వివరాలన్నీ చదివి వినిపించి వారి చేత ఈకేవైసీ చేయించాలని కోరారు. ఈ నెల 9న కొత్తపట్నం సచివాలయం-1, 10న కొత్తపట్నం సచివాలయం-2, 14న అల్లూరు-1, 15న అల్లూరు-2, 16న ఆలూరు, 17న ఈతముక్కల-1, 20న ఈతముక్కల-2, 21న కె.పల్లెపాలెం, 22న మడనూరు-1 23న మడనూరు-2 ఈ సచివాలయాల్లో అంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు సీఎం కావాలనే కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

చీమకుర్తి: ఈనెల 9వ తేదీన చీమకుర్తిలో జరగనున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం బండ్లమూడి గ్రామంలోని సచివాలయం పరిధిలో కార్యక్రమంపై స్థానిక పార్టీ నాయకులకు అవగాహన కల్పించారు. కరపత్రాలను ఆవిష్కరించారు. జేసీఎస్ కన్వీనర్ చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యెన్నం శేషిరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్

ఒంగోలు టౌన్: విశాఖ హక్కు ఆంధ్రుల హక్కు అంటూ నినదిస్తూ వివిధ విద్యార్థి సంఘాలు ఒంగోలు నగరంలో బుధవారం విద్యాసంస్థల బంద్ పాటించాయి. అనంతరం కాపు కళ్యాణ మండపం కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. విశాఖ ఉక్కును విక్రయిస్తే ఊరుకునేది లేదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విశాఖ ఉక్కును అదానీకి అప్పగించేందుకు బీజేపీ కుయుక్తులు చేస్తోందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు విమర్శించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్ వినోద్, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఎల్.రాజశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, వీరాస్వామి పాల్గొన్నారు.

చీమకుర్తి: ప్రధాని నరేంద్ర మోదీపై ఎస్ఎఫ్ఐ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు బుధవారం చీమకుర్తిలోని ఎస్ఎఫ్ఐ నాయకులు ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీని మూసేసి నిరసనలను తెలిపారు. ప్రధాని మోదీ.. దేశంలోని పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను నిరసిస్తూ వెయ్యి రోజుల నుంచి విశాఖ కార్మికులు ధర్నా చేస్తున్నట్లు గుర్తు చేశారు జీ.దేవరాజు, పల్లాపల్లి ఆంజనేయులు, చిన్నపరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా వర్షాలు

ఒంగోలు సెంట్రల్: వాయుగుండంతో జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వ్యవసాయ పొలాలు పదునెక్కాయి. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు 38 మండలాలకు గాను 33 మండలాల్లో వర్షపాతం నమోదైంది. ఐదు రోజులుగా సరాసరి 55.5 మి.మీల వర్షపాతం నమోదు కాగా మంగళవారం 647.2 మి.మీ వర్షపాతం నమోదైంది.

దామచర్ల జనార్దన్ ఇదేనా మీ సంస్కృతి?



మీడియాతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నగర కన్వీనర్ కటారి శంకర్

ఒంగోలు: ఒక పార్టీ నాయకులను ఉద్దేశించి దామచర్ల జనార్దన్‌రావు చేసిన పరుష పదజాలం చూస్తుంటే అతని అసంతృప్తి ఏంటో ఇట్టే అర్థం అవుతుందని వైఎస్సార్‌సీపీ నగర కన్వీనర్ కటారి శంకర్ మండిపడ్డారు. బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దామచర్ల జనార్దన్‌రావు తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఇష్టం వచ్చినట్లు బాలినేని శ్రీనివాసరెడ్డిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బకింగ్‌హాం కెనాల్ బ్రిడ్జి పనులు 80 శాతం మీరు చేశామని చెప్పేటప్పుడు దానికి కమిషన్లు ఎవరికి వెళతాయో సమాధానం చెప్పాలన్నారు. బాలినేని స్వయంగా రూ. 40 లక్షలు వెచ్చించి బ్రిడ్జి నిర్మాణం కోసం వ్యయం చేశారన్నారు. కమిషన్లు దండుకున్నది మీరు...ఆరోపణలు మాపైనా.. అంటూ మండిపడ్డారు. వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారు ఆళ్ల రవీంద్రారెడ్డి మాట్లాడుతూ తమ మండలంలో టీడీపీ నిర్మాణం చేశామని చెబుతున్న బ్రిడ్జిలు సునామీ సమయంలో బాలినేని ప్రతిపాదిస్తే అవి కేంద్రం మంజూరు చేయడం జరిగిందని, వాటి కాంట్రాక్టుల విషయంలో జరిగిన జాప్యం వల్ల టీడీపీ హయాంలో పనులు చేపట్టడం జరిగిందన్నారు. గురువారం నుంచి మండలంలో ఉన్న అన్ని సచివాలయాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ వివరాలను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అల్లూరు-ఆలూరు-చేజర్ల రోడ్డు రూ. 6.62 కోట్లు, ప్రతి సచివాలయ పరిధిలో భవనాల నిర్మాణం కోసం రూ. 70 లక్షలు చొప్పున రూ. 10.50 కోట్లు, సిమెంట్ రోడ్లకు రూ. 10 కోట్లు, గ్రావెల్ రోడ్లకు రూ.10 కోట్లు, ఆలకూరపాడు రోడ్డుకు రూ.1.70 కోట్లు, రాజుపాలెం-పెద పట్టపుపాలెం రోడ్డుకు రూ.34 లక్షలు, నాడు నేడు ద్వారా 58 పాఠశాలలకుగాను 46 పాఠశాలల్లో అత్యంత అధునాతన వసతులు, ఈతముక్కల, కొత్తపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నేడు ఆధునికీకరించిన తీరు- అందుతున్న వైద్య సేవలు, మండలానికి ప్రత్యేకంగా ఒక 108, 104 కేటాయింపు వంటివి అనేకం తమ అభివృద్ధిలో భాగమేనన్నారు. రూ.450కోట్లతో షిప్పింగ్ హార్బర్ నిర్మాణం త్వరలోనే ప్రారంభం కాబోతుందని, 3వేలమందికిపైగా ప్రజానీకానికి జగనన్న లేఅవుట్లలో ఇళ్ల స్థలాలతోపాటు అన్ని రకాల వసతులు కల్పించడం జరిగిందన్నారు. మోటుమాల- గుండమాల రూ. 84 లక్షలు టెండర్ పూర్తయిందని, త్వరలోనే పనులు కూడా ప్రారంభం అవుతున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కావాటి రవికుమార్. ఖలీల్‌బాషా పాల్గొన్నారు.

రాజు మంచివాడైతే రాజ్యం సుభిక్షం

మద్దిపాడు: రాజు మంచి వాడైతే రాజ్యం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవీ నాగిరెడ్డి అన్నారు. మండలంలోని గుండ్లాపల్లి సమీపంలో పొగాకు పంటను బుధవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని పండగ చేసిన వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలం రైతులకు అన్ని పంటల్లో లాభదాయకంగా ఉందని అన్నారు. ముఖ్యంగా ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల వారు రబీలో వేసే పొగాకు పంటకు మంచి ధరలు లభించాయని చెప్పారు. మంచి వర్షాలు కురిసే ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చంద్రబాబు, ఆయన కొడుకు లోకేష్ ఇద్దరూ యాత్రలు చేస్తూ రాష్ట్రంలో కలియతిరిగారని ఆ సమయంలో వర్షాలు పడకుండా పోయాయన్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో నుంచి కరువు పాదం హైదరాబాద్ వెళ్లిన తరువాత వర్షం కురిసిందని ప్రజలు అంటున్నారని అన్నారు. జాతీయ విపత్తుల కమిటీ సిఫారసుల మేరకు మాత్రమే కరువు జిల్లాలను ప్రకటించాలని.. అంతేకాని కొందరు రైతు నాయకులమని చెప్పుకుంటూ డిమాండ్లు చేయడం సరికాదని చెప్పారు. భారత పొగాకు బోర్డు మెంబర్, జిల్లా వ్యవసాయ విభాగం అధ్యక్షుడు మారెడ్డి సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, పొగాకు రైతు పల్లకి సత్యన్నారాయణ రెడ్డి, యేమిరెడ్డి విజయ భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

బాధితులకు పునరావాసం ఏర్పాటు



మాట్లాడుతున్న బంగారుబాబు, తహసీల్దార్

నాగులుప్పలపాడు: మండలంలో గత రాత్రి కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ క్రమంలో నాగులుప్పలపాడు గ్రామంలో ఇంకొల్లు వెళ్ళే రోడ్డు లో ఉన్న 30 ఎస్టీ కుటుంబాల ఇళ్ల ల్లోకి వరద నీరు వచ్చి చేరడంతో తహసీల్దార్ సుజన్ కుమార్ బాధితులకు నాగులుప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పునరావాసం కల్పించారు. పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు.. సరుకులు, బియ్యం పంపిణీ చేశారు.

ప్రభుత్వ పథకాల అమల్లో అలసత్వం తగదు

నాగులుప్పలపాడు: ప్రభుత్వ పథకాల అమల్లో ఏ ఒక్క అధికారి కూడా అలసత్వం లేకుండా పనిచేయాలని ఎంపీడీవో జయమణి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ గురువారం నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంతో పాటు ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి డిస్‌ప్లేలను అందుబాటులో ఉంచడం అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉత్సాహంగా జల్ దీవాలి



జల్ దివాళి పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పీడీ రవికుమార్



ముగ్గుతో కుండలు చేతబూనిన సమాఖ్య మహిళలతో మేయర్ గంగాడ సుజాత

- నీటి ఆవశ్యకతపై మహిళలకు అవగాహన
- జల్ దివాళి కిట్లు పంపిణీ చేసిన మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు సబర్బన్: నీటి ఆవశ్యకత గురించి ప్రతి మహిళ తెలుసుకోవాలని అందుకే కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా జల్ దివాళి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. స్థానిక వెంగముక్కలపాలెం రోడ్డులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్-2 వద్ద బుధవారం జల్ దివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒంగోలు నగర పాలక సంస్థ-మెప్మా సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. నీటి కోసం మహిళలు...మహిళల కోసం నీరు..అన్న నినాదంతో నీటి ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. మెప్మా ఆధ్వర్యంలో సమాఖ్య మహిళలకు రోజువారీ వాడే నీరు, నీటి అవసరాలు, ఎంత మేర ప్రతి రోజు నీరు వాడాలో తెలిపారు. ఈ సందర్భంగా నీటి లభ్యత, ఆవశ్యకతలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జల్ దివాళి కిట్లలో ఉన్న క్యారీ బ్యాగు, వాటర్ బాటిల్, గ్లాసులను అందజేశారు. మెప్మా పీడీ తేళ్ళ రవికుమార్, నోడల్ అధికారి డీఈఈ గణపతి, మెప్మా అధికారి డీసీహెచ్ కొండయ్య పాల్గొన్నారు.

10 నుంచి చెకుముకి సంబరాలు

ఒంగోలు టౌన్: రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తేది నుంచి చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభమవుతాయని జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్ జయప్రకాశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10న పాఠశాల స్థాయి, మండల పట్టణ స్థాయిలో 30వ తేదిన, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న, రాష్ట్ర స్థాయిలో 2024 జనవరి 27,28 తేదీల్లో నిర్వహించనున్నట్లు వివరించారు. పిల్లల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు, సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ సంబరాలు ఉపయోగపడతాయని తెలిపారు.

ఎలక్ట్రీషియన్ కోర్సులో ఉచిత శిక్షణ

ఒంగోలు టౌన్: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి చదివిన నిరుద్యోగ యువతీయువకులకు ఎలక్ట్రీషియన్ హెల్పర్ కోర్సులో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఆర్.లోకనాథం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలులోని స్కిల్ హబ్ సెంటర్‌లో రెండు నెలలపాటు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. వివరాలకు 9493920671కు ఫోన్ ద్వారా సంప్రదించాల్సిందిగా కోరారు.

చలో హైదరాబాద్ జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంఈఎఫ్ నాయకులు

చీమకుర్తి: ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 11న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఈఎఫ్ జాతీయ నాయకులు బొంతా ఏసుదాస్ పిలుపునిచ్చారు. బుధవారం చీమకుర్తి క్రిష్టియన్ పాలెంలో చలో హైదరాబాద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. స్థానిక ఎంఆర్పీఎస్ మండల నాయకుడు పాటిబండ్ల జక్రయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను మద్దతుగా హైదరాబాద్‌లో మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. చీమకుర్తి మండలం నుంచి ఎక్కువ మంది ఎంఆర్పీఎస్, ఎంఈఎఫ్ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. వెంకటేశ్వర్లు, బాబూరావు, సాల్మన్, వంశీ పాల్గొన్నారు.

రంగ భూమి కళాకారుల సమస్యలకు పరిష్కారం



సమస్యలను తెలుసుకుంటున్న సాంస్కృతిక శాఖ చైర్పర్సన్ వంగపూడి ఉష

ఒంగోలు మెట్రో: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్పర్సన్ వంగపండు ఉష ని కలిసి కళాకారుల సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వం నుంచి రావాల్సినటు వంటి పాత బకాయిల గురించి, అలాగే ఒంగోలు పట్టణంలో రిహార్సల్స్ కోసం ఒక గదిని కేటాయించడం గురించి, మొదలగు కళాకారుల సమస్యలపై ఆమె స్పందించారు. పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. అనంతరం ఆమెను సత్కరించారు. జిల్లా రంగభూమి కళాకారుల సంఘం అధ్యక్షులు బేతంశెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ ,కోశాధికారి ధేనువ కొండ సుబ్బయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, ప్రకాశం జిల్లా పౌరాణిక రంగస్థల కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షులు వాకా సంజీవరెడ్డి పాల్గొన్నారు.

శ్రీగిరిలో మహా సుదర్శన హోమం

ఒంగోలు మెట్రో: లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ ఒంగోలు కొండపై శ్రీగిరి వేంకటేశ్వర స్వామి ఆలయంలో మహా సుదర్శన హోమాన్ని బుధవారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం అభినందనీయం

ఒంగోలు సెంట్రల్: ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు పాటిస్తూ మంచి పంటలు వేయటంపై రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) రాష్ట్ర కోఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్ రెడ్డి అభినందించారు. కనిగిరి డివిజన్ పునుగోడులో బుధవారం ప్రకృతి వ్యవసాయ ద్వారా సాగు చేసిన పలు కూరగాయలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణితో కలిసి పరిశీలించారు. రైతు వెలుగొండయ్య వరి గట్లపై వేసిన వంగ, బెండ, బంతి, ఫెన్సింగ్‌కి బీర, కాకర, సార పంటలు సాగును పరిశీలించారు. డ్రాప్ ప్రూఫ్ మోడల్‌లో కంది, ఆముదం, సజ్జ, గోరు చిక్కుడు, అనుములు, అలసంద సాగు చేశారు. రైతు నారాయణ కంది ప్రధాన పంటలో అంతర పంటగా వేరుశనగ, పొద్దు తిరుగుడు, శనగ, సజ్జ, మినుములు, గోంగూర, వంగ, మిరప, ఆముదం, జొన్నలను పరిశీలించారు. ఎనీటైమ్ మనీ (ఎటీఎం) ద్వారా సాగు చేస్తున్న కూరగాయలు రైతుల ఆర్థిక అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని కర్నాటి ప్రభాకర్ రెడ్డి అన్నారు. డీపీఎం సుభాషిణి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఫెర్టిసైజ్ లేని ఉత్పత్తుల దుకాణం (ఎన్‌పీఎం)ను పరిశీలించారు. ఎంటీ విజయవాణి, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధాన్ని ఆపాలి

ఒంగోలు టౌన్: పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని తక్షణమే ఆపివేసి శాంతిని నెలకొల్పాలని శాసన మండలి సభ్యులు కె.యస్. లక్ష్మణరావు పిలుపునిచ్చారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో బుధవారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో సెమినార్ నిర్వహించారు. యుద్ధానికి వ్యతిరేకంగా భారత దేశం మాట్లాడక పోవడం దారుణమైన విషయన్నారు. ఏవీ పుల్లారావు, వై.సిద్దయ్య, శేషయ్య, రాంబాబు, దామా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.